**తపస్య సంవత్సరము** **15.11.2015**

# వ్యర్థ కర్మ ముక్తి వారము

**1. స్వమానము –** నేను బ్రహ్మాబాబా యొక్క ప్రతి కర్మ రూపీ అడుగుపై అడుగు వేసి నడిచే బాబా సమాన ఆత్మను.

– ఏకాంతంలో కూర్చుని లోతుగా ఈ విధంగా **స్వచింతన** చెయ్యండి – నా లక్ష్యం బాబా సమానంగా అవ్వడం, మరి నా కర్మలు కూడా బాబా సమానంగా ఉన్నాయా... బాబా ప్రతి అడుగు స్మృతిలోనే జరిగేది కనుక ఆ కర్మలు స్మృతిచిహ్నాలుగా మిగిలిపోయాయి. మరి నేను కూడా స్మృతిలో ఉండి కర్మలు చేస్తూ నా కర్మలను కూడా స్మృతిచిహ్నాలుగా చేసుకుంటున్నానా... లోకులకు నా కర్మలు ప్రేరణాదాయకంగా అవుతున్నాయా... బ్రహ్మాబాబా సమానంగా అవ్వాలన్నది నా లక్ష్యం అయినప్పుడు నా కర్మ రూపీ అడుగును కూడా వారి సమానంగా వెయ్యాలి...

**2. యోగాభ్యాసం –**

1. **నేను ఏ కర్మను చేస్తానో, నన్ను చూసి అందరూ అదే చేస్తారు** అన్న స్లోగన్ ఎప్పుడూ బ్రహ్మాబాబాకు గుర్తుండేది, అందరికీ గుర్తు తెప్పించేవారు కూడా. బ్రహ్మాబాబా దీనిపై ప్రత్యేకమైన అటెన్షన్‌ను ఉంచేవారు, అందరికీ అటెన్షన్‌ను ఇప్పించేవారు. ప్రతి అడుగు బాబా స్మృతిలోనే వెయ్యాలి, ప్రతి కర్మ బాబా స్మృతిలోనే జరగాలి అన్న అభ్యాసాన్ని నిరంతరం చేసారు, చేయించారు... ప్రతి అడుగు, ప్రతి కర్మలో బాబా స్మృతి ఇమిడి ఉండాలి అన్న అటెన్షన్‌ను పెట్టుకుందాం...
2. ఏ కర్మ అయినా, కర్మను చేసేకన్నా ముందు కొంచెం ఆగి, బ్రహ్మాబాబాను ఎదురుగా తెచ్చుకుని, బ్రహ్మాబాబా నా స్థానంలో ఉంటే ఈ కర్మను ఎలా చేసేవారు అని ఆలోచించండి... తర్వాత బ్రహ్మాబాబా ఎలా చేస్తారో అలాగే చెయ్యండి... దీనితో స్మృతియాత్ర సహజంగా అవ్వడమే కాకుండా  కర్మ కూడా శ్రేష్ఠంగా జరుగుతుంది.
3. రోజంతటిలో కనీసం 5 సార్లు వతనంలో బాబా వద్దకు వెళ్ళి వారితో ప్రేమపూర్వక సంభాషణ చెయ్యండి... శ్రేష్ఠ కర్మలను చేసే కళను నేర్చుకోండి మరియు వారినుండి స్వయంలో శక్తిని నింపుకోండి...

**3. ధారణ - శ్రేష్ఠ ఆచరణ**

– ఉచ్చరణ ఎంత శ్రేష్ఠంగా ఉన్నాకానీ మనిషి తన **శ్రేష్ఠ ఆచరణ** తోటే మహనీయుడు అవుతాడు' – సామెత

**4. చింతన -**

– బ్రహ్మాబాబా కర్మలు ఎలా ఉండేవి? ఉదయం నుండి రాత్రి వరకు బ్రహ్మాబాబా చేసిన కర్మలు ఎలా ఉండేవి? ఆ కర్మలలో ఎటువంటి అలౌకికకత మరియు విశేషత ఉండేవి?

– సత్యయుగంలో దేవీదేవతల కర్మలు ఎలా ఉంటాయి? వారి కర్మలు చేసే విధానం ఎలా ఉంటుంది?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! అల్లాహ్ పిల్లలైన వీరు తప్పకుండా ఏదో ఒక అద్భుతం చేస్తారు, వికారాల ఊబిలో మునిగిపోతున్న ప్రపంచాన్ని కాపాడుతారు... మాకు సహాయం చేస్తారు... మమ్మల్ని దుఃఖాల నుండి కాపాడుతారు... అని పూర్తి ప్రపంచం ఎంతో ఆశతో మన వైపు చూస్తుంది. వారి దృష్టి మనపట్ల చాలా ఉన్నతంగా ఉంది. అటువంటప్పుడు మన బాధ్యత కూడా చాలా పెరుగుతుంది. మన జీవితం, మన కర్మపై మనం ఎంతో ప్రత్యేక శ్రద్ధను ఉంచాలి ఎందుకంటే సాధారణమైనవారిమి కాదు, మనం అల్లాహ్ పిల్లలం, ఈశ్వరీయ సంతానం, బాబా సమాన ఆత్మలం.